## ఉదయం 6 నుండే ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రి

**చిన్నమండెం, ఆగస్టు 17, ప్రభాతవార్త :**



మండలంలోని పడమటికోన గ్రామం బోరెడ్డిగారిపల్లెలో రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆయన తన నివాసంలో శనివారం ఉదయం 6 గంటల నుండే ప్రజా సమస్యలను పరిష్కారంలో అలుపెరగక వచ్చిన ప్రతి ఒక్కరిని పలకరిస్తూ సమస్యలను పరిష్కరించారు. పలువురు ఆయనను కలిసి సమస్యల విన్నవించగా, వెంటనే ఫోన్ ద్వారా అవసరమైతే లెటర్ల ద్వారా వారి సమస్యలను పరిష్కరించారు. మంత్రి పదవి చేపట్టిన నాటి నుండి తన బాధ్యతలు నిర్వహిస్తూ సమస్యలతో వచ్చిన వేలాది మంది ప్రజలకు అలుపెరగక సేవలు అందిస్తుండడంతో సహాయం కోసం వచ్చిన ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 18 ఆగష్టు 2024


## తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**నందలూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త:**



మండల తాసిల్దార్ కార్యాలయంను రాజంపేట సబ్ కలెక్టర్ వైకుం నదియా దేవి శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలోని రికార్డ్స్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం కార్యాలయంలోని ఇంచార్జ్ తసిల్దార్ మోహన్ కృష్ణ మరియు సిబ్బందితో సమావేశం నిర్వహించి మండలంలోని భూములు రీ సర్వే ఖచ్చితంగా నిర్వహించాలని ఎక్కడ అవకతవకలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి వారికి సముచిత న్యాయం చేయాలని తాసిల్దార్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ మోహన్ కృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుశీల్ కుమార్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేపటి నుంచి బదిలీల జాతర

- పారదర్శకంగా బదిలీల ప్రక్రియ - బదిలీ మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే సీరియస్...

- పాత జిల్లాల ప్రాతిపదికన బదిలీలు. 15శాఖల్లో బదిలీలు. ఎక్సైజ్‌కు మాత్రం సెప్టెంబర్ 5-15మధ్య. విద్య, వైద్య సంక్షేమ శాఖలకు నో ఛాన్స్..

**రాజంపేట అర్బన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో బదిలీ జాతరకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేపటి నుంచి బదిలీల ప్రక్రియ అధికారికంగా ప్రారంభం అవుతుంది. ఈనెల 31లోగా బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీఓఎంస్ నెం.75 జారీ చేసింది. పాత జిల్లాల ప్రాతిపదికన బదిలీలు చేయాలని జీఓలో పేర్కొన్నారు. బదిలీల వ్యవహారంను ఫిర్యాదులకు ఆరోపణలకు అవకాశం లేకుండా ఆయా శాఖల ఉన్నతాధికారులు జాగ్రత్తగా చూసుకోవాలని బదిలీ ఉత్తర్వుల్లో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్ స్పష్టం చేశారు. అంతేకాకుండా బదిలీలు పారదర్శకంగా ఉండాలని 75జీఓ ప్రకారం జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే సీరియస్‌గా పరిగణిస్తామని ప్రిన్సిపాల్ సెక్రటరీ హెచ్చరించారు. జీఓను పరిశీలిస్తే రెవెన్యూ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, పౌరసరఫరాలు, పురపాలక శాఖ, మైనింగ్, కమర్షియల్ ట్యాక్స్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, దేవదాయ శాఖ, పరిశ్రమలు, రవాణా శాఖ, ఎక్సైజ్, అన్ని ఇంజనీరింగ్ శాఖల్లో బదిలీలు జరగనున్నాయి. జూలై 15లోగా 5ఏళ్ల ఎక్కడ సర్వీస్ పూర్తి చేసిన బదిలీకి అర్హులు అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కీలకం కానున్న ఎక్సైజ్ శాఖలో మాత్రం సెప్టెంబర్ 5 నుంచి 15లోగా ఉద్యోగుల బదిలీలు పూర్తి కావాలని బదిలీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బదిలీల ప్రక్రియలో ఉద్యోగులకు క్యాన్సర్, గుండె శస్త్ర చికిత్సలు, న్యూరో సర్జరి, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ లాంటి అతి ముఖ్యమైన వైద్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి బదిలీ ఉత్తర్వుల్లో ఆంక్షలు సడలిస్తారు. అలాగే భార్య భర్తల కేసులో ప్రత్యేకంగా పరిగణిస్తారు. ఇకపోతే ముఖ్యమైన విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, సాంఘీక సంక్షేమ శాఖలకు ఈ బదిలీ ఉత్తర్వుల్లో ప్రస్తావించకపోవడం విశేషం. ఎందుకంటే ఇప్పటికే విద్యా శాఖకు సంబంధించి అకడమిక్ ప్రారంభం కావడం సాంఘీక సంక్షేమ శాఖ విద్యా శాఖకు ముడి పడి ఉండటంతో ఈ బదిలీ జీఓలో పేర్కొనలేదని తెలుస్తోంది. ఉపాధ్యాయుల బదిలీలు ప్రత్యేకంగా షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా బదిలీ జాతర ప్రారంభమైన నేపథ్యంలో గత జగన్ సర్కార్ హయాంలో పేరుకు సాధారణ బదిలీల ప్రక్రియ అయినా పూర్తిగా రాజకీయ జోక్యంతోనే జరిగాయి. చంద్రబాబు నాయకత్వంలో తాజా బదిలీల ప్రక్రియలో రాజకీయ జోక్యం ఉంటుందా లేదా అన్నది వేచి చూడాల్సిందే. ఇటీవలే జరిగిన ఎస్ఐ, సీఐ బదిలీల్లో కూటమి నేతల సిఫార్సు లేఖలు ఆధారంగానే బదిలీలు జరిగాయి. అలాగే రెవెన్యూలో తహసీల్దార్‌ల బదిలీలు కూడ నేతల సిఫార్సు మేరకే పోస్టింగులు ఖరారు అయిన విశయం అక్షర సత్యం. ఈ నేపథ్యంలో తాజా బదిలీల ప్రక్రియను పరిశీలిస్తే పంచాయతీ రాజ్



ఇంజనీరింగ్ విభాగం మైనింగ్, పట్టణాభివృద్ధి శాఖ, రవాణా శాఖ, కమర్షియల్ ట్యాక్స్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల్లో పెద్దఎత్తున బదిలీల సంధర్భంగా శాఖా పరమైన కీలక అధికారులకు ముడుపులు ముట్టచెప్పనిదే బదిలీలు జరిగే పరిస్థితి లేదు. అంతే కాకుండా నేతల సిఫార్సు లేఖలకు వెలకట్టే పరిస్థితి లేకపోలేదు. ఒకే చోట అయిదేళ్ల పనిచేసిన వారికే బదిలీలు అయినా రిక్వెస్ట్ బదిలీలకు కూడ పరస్పర అంగీకారంతో అవకాశం ఇచ్చిన నేపథ్యంలో రాజకీయ నేతల సిఫార్సు లేఖలు ఏ మేరకు పరిగణలోకి తీసుకోకుండా బదిలీలు జరుగుతాయా లేదా అన్నది వేచిచూడాల్సిందే.

### తొగటవీధిలో గ్యాస్ సిలిండరు పేలి

# ముగ్గురు దుర్మరణం

- భర్త వేధింపులు తాళలేక సిలిండరు పేల్చుకొని ఆత్మహత్య

- భార్య, ఇద్దరు పిల్లలు మృతి





**రాయచోటి, ఆగస్టు 17, ప్రభాతవార్త:**

రాయచోటి పట్టణంలోని తొగటవీధిలో శనివారం ఉదయం గ్యాస్ సిలిండరు పేలి ముగ్గురు మృతి చెందారు. సిలిండరు పేలిన విషయం తెలుసుకున్న రాయచోటి పట్టణ వాసులు ఒక్కసారిగా తొగటవీధికి చేరుకోవడంతో జనసంద్రంలా మారింది. గ్యాస్ సిలిండరు ఎపేలిన ప్రమాదంలో తల్లి రమాదేవి(33)తో పాటు కుమారుడు ప్రభుకుమార్(8), కుమార్తె ఎర్రగుడి యశ్విని(6) మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాయచోటి పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వారితో పాటు ఫైర్ అధికారులు సంఘటనా స్థలం వద్ద చేరుకున్నారు. అప్పటికే ముగ్గురు మృతదేహాలు పూర్తిగా ఖాళిపోవడం జరిగిందన్నారు. మృతి చెందిన తల్లి భర్త కువైట్‌లో ఉన్నారని కువైట్ నుంచి భార్యకు వేధింపులు ఉండడం వలన గ్యాస్ పేల్చుకొని భార్య ఇద్దరు పిల్లలు మృతి చెందినట్లు విచారించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరసింహారెడ్డి తెలిపారు.

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి పట్టణంలోని తొగటవీధిలో శనివారం ఉదయం గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతి చెందడంతో తొగట వీధి అంతా జనసందోహంతో నిండిపోయింది. ప్రమాదం జరిగిన స్థలాన్ని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పరిశీలించి మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంత ఘోర ప్రమాదం ఎలా జరిగింది? ప్రమాదానికి గల కారణాలను త్వరితగతిన గుర్తించాలని అక్కడికి విచ్చేసిన పోలీసు అధికారులను ఆదేశించారు. గ్యాస్ సిలిండరు పేలిన ప్రమాదంలో తల్లి రమాదేవితో పాటు కుమారుడు ప్రభు మనోహర్, కుమార్తె ఎర్రగుడి యశ్విని మృతి చెందడంతో వారికి మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘోర ప్రమాదానికి గల కారణాలను త్వరితగతిన గుర్తించాలని పోలీసులకు సూచించారు.



# ప్రాణం పోసే వైద్యులనే ప్రాణం తీస్తే దిక్కులేదా

**రాజంపేట అర్బన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:**

ప్రాణాలు కాపాడే వైద్యుల ప్రాణాలకే దిక్కు లేకపోతే ఏమి చేయాలని ఊపిరి పోసే వారినే ఊపిరి తీస్తున్నారని రాజంపేటలో వైద్యులు నిరసన వ్యక్తం చేశారు. వైద్యుల ప్రాణాలకే దిక్కు లేకపోతే పరిస్థితి అమానుషం అని వైద్యులు నిరసన ప్రదర్శనలో ఆవేదన వ్యక్తం చేశారు. కలకత్తాలో పీజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వైద్యురాలిని హత్యాచారం సంఘటనకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు రాజంపేటలో వైద్యులు నిరసన ర్యాలీ వ్యక్తం చేశారు. స్థానిక ఐఎంఏ హాల్ నుంచి ప్రధాన రహదారి మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు వైద్యులు ప్రదర్శణ నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యలయంలో డిప్యూటి తహసీల్దార్ సుజాతకు వైద్యురాలి హత్యకు కారుకులైన వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వినతిపత్రం అందజేశారు. మరో వైపు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి ఇంచార్స్ డాక్టర్ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో వైద్యులు కలకత్తా వైద్యురాలి హత్యాచారానికి నిరసనగా ఆందోళన నిర్వహించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ నాగేశ్వర రాజు మాట్లాడుతూ వైద్యుల ప్రాణాలు తీస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దిగ్భ్రాంతికి గురి చేస్తుందన్నారు. వైద్యులకు, వైద్య సిబ్బందికి రక్షణ లేకుండా పోయిందని విచారణ వ్యక్తం చేశారు. ప్రతి ఏరియా ఆసుపత్రిలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు జరిగిన ఐఎంఏ వైద్యుల ర్యాలీలో డాక్టర్ సుధాకర్ డాక్టర్ చలమయ్య, డాక్టర్ బాలరాజు, డాక్టర్ జగన్‌మోహన్ డాక్టర్ అనురాధ, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ నవీన్, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ శ్రీకృష్ణ, డాక్టర్ లక్ష్మి ప్రసన్న, డాక్టర్ సునీల్, డాక్టర్ కామేశ్వరమ్మ, డాక్టర్ జీవి సుబ్బారెడ్డి తేజస్విని తదితరులు పాల్గొన్నారు.




### దోషులను కఠినంగా శిక్షించాలి-బీజేపీ

కలకత్తాలో పీజీ విద్యను అభ్యసిస్తున్న వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపి అసెంబ్లీ ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైద్య విధ్యార్థి మృతికి సంతాపంగా కొవొత్తులతో బీజేపి నేతలు నివాళి అర్పించారు. దేశ్యాప్తంగా సంచలనం సృష్టించిన వైద్యురాలి హత్యాచార సంఘటనలో దోశులను సకాలంలో పట్టుకోవడంలో విఫలమైన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి నేతలు పట్టుపోగుల ఆదినారాయణ, హరిప్రసాద్, సూర్యచంద్ర, రమణ, సీకే నాగరాజు, ప్రత్తిపాటి నవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ ఘటనలో దోషుల్ని

# నడిరోడ్డుపై ఉరి తీయాలి

ర్యాలీలో ముక్తకంఠంతో నినదించిన ప్రొద్దుటూరు ప్రైవేట్ హాస్పిటల్స్ వైద్యులు




**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:**

కోల్‌కత్తాలో ఈనెల 9న మహిళా డాక్టర్‌పూ జరిగిన అత్యాచార ఘటనను నిరసిస్తూ ప్రొద్దుటూరు ప్రైవేట్ డాక్టర్‌లు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. జమ్మలమడుగు రోడ్డులోని ఐఎంఏ హాల్ నుంచి శివాలయం సర్కిల్ వరకు వైద్యులు ర్యాలీ చేశారు. శివాలయం సెంటర్‌లో పలువురు వైద్యులు ప్రసంగించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఏ రోజైతే మహిళలపై దాడులు ఆగుతాయో ఆ రోజే భారతదేశానికి పూర్తి స్వాతంత్ర్యం వచ్చినట్లు అని మహిళా డాక్టర్‌పై జరిగింది గ్యాంగ్ రేప్ అయితే ఒక్కరినే ఎలా అరెస్ట్ చేస్తారన్నారు. ఢిల్లీలో జరిగిన నిర్భయ ఘటన కంటే ఇది దారుణ ఘటనని, ఈ అత్యాచార ఘటన ఊహించుకుంటేనే భయం వేస్తుందన్నారు. వక్ర బుద్ధితో మహిళలపై కన్నెత్తి చూసే వారి ఒంట్లో భయం కలిగేలా చట్టాలు మన దేశంలో రావాలని, హాస్పిటల్స్‌లో నైట్ డ్యూటీ చేసే మహిళా వైద్యులకు ప్రత్యేక వసతులు కల్పించాలని, అసలైన దోషుల్ని శిక్షించే వరకూ ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ జీవీజీ మహేష్, కార్యదర్శి హరీష్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి, సీనియర్ వైద్యులు ధనిరెడ్డి నరసింహారెడ్డి, త్యాగరాజ రెడ్డి, స్వరూప్‌కుమార్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, వరుణ్‌కుమార్ రెడ్డి, సాయి ప్రసాద్, మహిళా వైద్యులు వరలక్ష్మి, ప్రమీళా రంగారెడ్డి, పద్మలత, ప్రతిమ దేశాయి, సల్మా భాను పాల్గొన్నారు.

## ఖాజీపేట సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆర్.మోహన్

**ఖాజీపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త:**

ఖాజీపేట సీఐగా శనివారం ఆర్.మోహన్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్నటువంటి సీఐ రామాంజులు బదిలీ కావడంతో ఆర్.మోహన్ అన్నమయ్య జిల్లా నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చి శనివారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన నూతన సీఐ ఆర్ మోహన్‌కు సిబ్బంది పుష్ప గుచ్ఛాలని అందజేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా సీఐ మోహన్ మాట్లాడుతూ పట్టణంలో శాంతియుత వాతావరణం, ట్రాఫిక్, నియంత్రణ, నేరాలను అరికట్టేందుకు కృషి చేస్తానని మహిళలపై వేధింపులు, అసాంఘీక శక్తుల చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు.

## నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

**దువ్వూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:**



విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరణీ కృష్ణ అన్నారు. శనివారం దువ్వూరు మండల పరిధిలో సబ్ స్టేషన్లను ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా విద్యుత్ రైతులకు ఎలా అందిస్తున్నారు. అలాగే వాణిజ్య సంస్థలకు ఎలా కరెంట్ అందిస్తున్నారని రికార్డుల తనిఖీ నిర్వహించారు. అనంతరం దువ్వూరు ఉపకేంద్రం నందు విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ వీరారెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరణీ కృష్ణ మాట్లాడుతూ రైతులకు, గృహాలకు నాణ్యమైన విద్యుత్ అందించాలని, అలాగే మండలంలోని విద్యుత్ శాఖకు బాకీ ఉన్న మొండి బకాయిలను వెంటనే వసూలు చేయాలని సిబ్బందికి సూచించడంతో పాటు విద్యుత్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామభద్రయ్య, టెక్నికల్ ఏఈ జబ్బార్, జూనియర్ ఇంజనీర్ కృష్ణ, దువ్వూరు టౌన్ లైన్‌మేన్ నాయబ్ రసూల్, లైన్ ఇన్స్‌స్పెక్టర్ శేశయ్య, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ మోటార్ల వద్ద వైర్లు చోరీ

**దువ్వూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చల్లబసాయపల్లె గ్రామం నుంచి మనేరాంపల్లె గ్రామం వరకు, మనేరాం పల్లె గ్రామం నుంచి గుడిపాడు గ్రామం వరకు, మనెరాంపల్లె గ్రామం నుంచి క్రీస్తు రాజపురం హైవే రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న రైతుల మోటార్ల వైర్లను దొంగలు కత్తిరించుకొని చోరీ చేశారు. శుక్రవారం అర్థరాత్రి తరువాత రోడ్డుకు ఇరువైపులా ఉన్న మోటార్ల వయర్లను గుర్తు తెలియజని వ్యక్తులు చోరీ చేసినట్లు రైతులు తెలిపారు. 35 నుంచి 40వరకు మోటార్ వైర్లను కత్తిరించుకొని తీసుకువెళ్లారు. రైతులు పంటలు వేసుకొని పంటకు నీరు కట్టుకునే సమయంలో ఇలా మోటార్ వయర్లు కత్తిరించుకొని తీసుకు వెళ్లడంతో రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. ఒక్కొక్క మోటారుకు 3000 నుంచి 4000 రూపాయలు ఖర్చు అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇలా దొంగలు సంవత్సరానికి రెండు, మూడు సార్లు మోటార్ వైర్లను కత్తిరించి తీసుకువెళ్లడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఏది ఏమైనా ప్రస్తుత ఎండలకు రైతులు నీరు కట్టుకునే సమయంలో మోటారు వయర్లను తీసుకెళ్లడంతో రైతులు పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు.

## అనవసర గొడవలకు దూరంగా ఉండండి-సీఐ శివశంకర్

**చాపాడు, ఆగస్టు 17, ప్రభాతవార్త:**

గ్రామాలలో ప్రజలు అనవసర గొడవలకు వెళ్లి సమస్యలు కొని తెచ్చుకోవద్దని మైదుకూరు గ్రామీణ సీఐ శివశంకర్, ఎస్ఐ చిన్న పెద్దయ్యలు తెలిపారు. శనివారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామాలైన ఖాదర్ పల్లి, చిన్న గురువలూరు, చిన్న వరదాయ పల్లి, నక్కలదిన్నె గ్రామాలలో స్పెషల్ పార్టీ పోలీసులతో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామాలలో సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పరిష్కరించుకోవాలే కానీ, అనవసర గొడవలకు దిగి ఇబ్బందులు ఎదుర్కోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో చాపాడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్‌పై అత్యాచార ఘటనపై నిరసన



**బద్వేలు అర్బన్, ఆగస్టు 17 (ప్రభాతవార్త):**

కోల్‌కతాలో మహిళా ట్రైనీ డాక్టర్‌పై జరిగిన దారుణ అత్యాచార ఘటనకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఓపీ సేవలను నిలిపేశారు ఇందులోభాగం ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు దీనిని తీవ్రంగా కండుస్తూ పెన్షనర్స్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బద్వేలు అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మీనాక్షిరెడ్డి, గోపాలక్రిష్ణ మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ మౌమితపై అత్యంత పాశవికంగా అత్యాచారం జరిపి హత్య చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. ఈ కేసును సీబీఐకి అప్పగించి నిష్పాక్షికంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. త్వరిత గతిన విచారణ పూర్తి అయ్యేందుకు ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. వైద్య సిబ్బంది రక్షణకై కేంద్రప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలన్నారు. ఈ దారుణఘటనను అందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హరికిరణ్, పద్మావతి, దివ్యశ్రీ, పవిత్ర, వెంకట దినేష్‌కుమార్, లక్ష్మినారాయణ, గుర్రాల హరికృష్ణ, వినయ్‌కుమార్, సుబ్బారెడ్డి, విష్ణు వర్ధన్‌రెడ్డి, కోటా సుమన్, వై.వి.సరస్వతి, పెంచలయ్య ఠాగూర్, నిహారిక, ప్రియాంక, నరసింహారెడ్డి తదితర ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మానవతా ర్యాలీని ప్రారంభించిన మంత్రి

**రాయచోటి, ఆగస్టు 17, ప్రభాతవార్త:**



రాయచోటి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు నిర్వహించిన శాంతియుత ర్యాలీని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు గత కొన్నేళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు చేపడతున్నారని భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి ప్రజలకు సహకరించాలన్నారు. పేదలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరూ తమకు తోచినంత పేదలకు సేవ చేసి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు.

# పార్టీలో విభేదాలు పూర్తిగా అవాస్తవం

పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్



**మదనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :**
పార్టీలో విభేదాలు అన్నమాట పూర్తిగా అవాస్తమని, క్రమశిక్షణకు మారుపేరు టిడిపి అని నియోజక వర్గంలో ఎమ్మెల్యే తరువాత ఇతరులకు ప్రాధాన్యత ఉంటుందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని నిమ్మనపల్లె సర్కిల్‌లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్నా క్యాంటిన్‌ను ప్రారంభించిందన్నారు. ఇందులో భాగంగా పట్టణంలో వారపు సంత, టమోటా మార్కెట్‌యార్డు వద్ద ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే తనతోపాటు అందరిని ఆహ్వానించారని, పనుల నిమిత్తం అందరూ సమయానికి చేరుకోలేకపోయారన్నారు. అనంతరం జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు మదనపల్లెకు విచ్చేసి అన్న క్యాంటిన్లు సందర్శించారన్నారు. పార్టీ నియమం ప్రకారం నాయకులు,కార్యకర్తలు ఆయనను కలవడం జరిగిందన్నారు. అయితే ఈ అంశాన్ని పనిగట్టుకొని కొందరు టిడిపిలో విబేధాలు మొదలయ్యాయని ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఇది సమంజసం కాదన్నారు. నియోజకవర్గంలో ప్రజలు చేత ఎన్నుకొన్న ఎమ్మెల్యేకి సర్వాదికారాలు ఉంటాయని ఆయన నిర్ణయాలకు తొలి ప్రాధాన్యత నివ్వాలన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఈ విషయంలో ఎటువంటి ఆపోహలు వద్దని సూచించారు. అదే విధంగా టిడిపి మైనార్టీ నాయకులు అన్వర్‌బాషా, జిల్లా అధ్యక్షుడికి తన సమస్యను విన్నవించుకొని ఆదుకోవాలని కోరడం జరిగిందని అయితే ఆయన మాటలను కొందరు వక్రీకరించి ఎమ్మెల్యేకి తప్పుడు సమాచారం అందించారన్నారు. ఇటువంటి విధానాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు మానుకోవాలని హితువు పలికారు. అనంతరం మైనార్టీ నాయకులు అన్వర్‌బాషా మాట్లాడుతూ టిడిపికి వీర విధేయుడన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా గెలుపుకోసం అలుపెరగని కృషి చేశామన్నారు. అటువంటి వ్యక్తిని తాను ఎందుకు విమర్శిస్తానని, కొందరు తనపై బురద చల్లడానికి అబండాలు వేస్తున్నారన్నారు. అటువంటి వారు ఎక్కువ కాలం మనుగడ కొనసాగించలేరన్నారు. కార్యక్రమంలో అరికెల జడ్పిహెచ్‌ఎస్ ఎస్‌ఎంసి అధ్యక్షులు భువనేశ్వర్‌రెడ్డి, జరిపిటి రామ్మూర్తి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమూల్‌డెయిరీని కొనసాగించి పాడిరైతులను కాపాడాలి

ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరయ్య




**మదనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :**
అమూల్ డెయిరీని యదావిధిగా కొనసాగించాలని ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం చిప్పిలి సమీపంలో ఉన్న ఆమూల్ డెయిరీ ముందు పాడిరైతులతో కలసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ గతంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సహకారం సంఘాల పేరుతో సచివాలయం సిబ్బంది వెటర్నరీ డాక్టర్లు కలిసి, వాలంటీర్లతో అమూల్ డెయిరీకి పాలు సేకరించాలని అమూల్ డెయిరీ వల్ల పాడి రైతులకు మంచిరేట్లు వస్తున్నాయని ఈ నేపధ్యంలో రాష్ట్రంలో నూతన ప్రభుత్వం వచ్చాక అమూల డెయిరీని సమస్యల్లోకి నెట్టుతోందని అన్నారు. గత ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్లకు అమూల్ డెయిరీ నుంచి పాలు కొనుగోలు చేసేందని, ఈ ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్లకు పాలు కొనుగోలు చేయడం మానేసిందని, ఈ నేపత్యంలో అమూల్ డెయిరీలో సేల్ పడిపోవడంతో యాజమాన్యం పాడి రైతులకు ధరలు తగ్గించారని, పాలు కొనుగోలు కూడా తగిస్తున్నట్లు డెయిరీ యాజమాన్యం చెబుతున్నారని అన్నారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు మాట్లాడుతూ వైసిపి, టిడిపిలు రాజకీయ కక్షలకోసం పాడిరైతులను బలిచేస్తున్నారని తెలిపారు. మంచిరేట్లు ఇస్తుంటే ఇలాంటి డెయిరని దెబ్బతీసి రైతులకు న్యాయం చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్రిష్ణప్ప, సాంబ, సిపిఐ చంద్రగిరి నియోజకవర్గ కార్యదర్శి బండి చలపతి, మదనపల్లె నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జీరో సర్వీస్ బదిలీతో ఉద్యోగుల్లో టెన్షన్

**మదనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :**
ఏపి ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల మార్గదర్శకాలు విడుదల చేస్తూ శనివారం ఉత్తర్వులు చేయడంతో ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైంది. ఐదేళ్ళ సర్వీస్ ఉన్న ఉద్యోగులు తప్పకుండా బదిలీ కావాలని పేర్కొంటూనే రిక్వెస్ట్ పరిపానాపరమైన అంశాల్లో జీరో సర్వీస్ కూడా బదిలీల్లో పరిశీలనకు తీసుకోవడం జరుగుతుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. విషయం తెలిసిన వెంటనే ఉద్యోగులు అధికారుల్లో తీవ్రమైన ఉత్కంఠ వ్యక్తమవుతోంది. ఇప్పటికేకొందరు అధికారులు తమకు ప్రాధాన్యత కలిగిన స్థానాలకు బదిలీ కావాలని నేతల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. జీరో సర్వీసు నిబంధనల పెడితే బదిలీలు అవినీతి మయం కావడంతో పాటు ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారని, ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించాలని ఉద్యోగ, సంఘాల నాయకులు కోరుతున్నారు.

# డాక్టర్‌పై అత్యాచారం హత్య చేసిన వారిని శిక్షించాలి

ఏఐటియుసిచే కొవ్వొత్తుల ప్రదర్శన




**మదనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :**
పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తాలోని ఆర్‌జీఆర్ మెడి కల్ కళాశాలలో మహిళా డ క్టార్‌పై సామూహిక అత్యా చారం, హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్వి పిఎల్.నర సింహులు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కా ర్మిక సంఘం జిల్లా కార్యద ర్శి క్రిష్ణప్ప డిమాండ్ చేశారు. స్థానిక టమోటా మార్కెట్‌యార్డు వద్ద శనివారం ఏఐటియుసి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఆడబిడ్డలకు రక్షణ లేదాఅని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి తిరుమల, ముభారక్, దేవా, వాసు, రెడ్డప్ప, మురళి, రెడ్డి, అనుసూయ, రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో వైద్య సిబ్బంది నిరసన



**మదనపల్లెక్రైం, ఆగస్టు 17 ప్రభాతవార్త :**
మదనపల్లెలో వైద్య సిబ్బంది శనివారం నిరసన తెలిపారు. కోల్‌కత్తాలో వైద్య విద్యార్థిని, జూనియర్ డాక్టర్ మౌమితపై జరిగిన గ్యాంగ్‌రేప్, హత్య చేసిన ముష్కరులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వైద్యసిబ్బంది నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రైవేటు వైద్యులు, నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఎంఎస్.రాజు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ జమున, ఆర్‌ఎంఓ ప్రసాద్‌రాజుల ఆధ్వర్యంలో ఓపి సేవలు బహిష్కరించి నినాదాఉల చేస్తూ ర్యాలీని పురవీధుల గుండా సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముష్కరులు డాక్టర్లను హత్య చేయడం అమానుషమని తెలిపారు. వెంటనే వారిని అరెస్టు చేయాలన్నారు. ఈ ర్యాలీలో ప్రైవేటు డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుమహిళల ప్రత్యేక పండగ వరలక్ష్మి వ్రతం



**నిమ్మనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :**
తెలుగంటి మహిళలు ప్రతి ఏడాది శ్రావణమాసం పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం విధిగా జరుపుకునేది వరలక్ష్మి వ్రతం ఈ సందర్భంగా ప్రతి ఇంటా భక్తిశ్రద్దలతో నిష్టగా తెల్లవారిజామున వారి వారి గృహాలు శుభ్రం చేసుకొని తలస్నాం చేసి అమ్మవారి చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకొని పూజలు చేసి పలువరు ముత్తైదులకు తాంబాలాలు ఇవ్వడం ఆనవాయితి. ఇదే సాంప్రదాయంతో నిమ్మనపల్లె మండలంలో ఘనంగా మహిళలు జరుపుకొన్నారు. అదే విధంగా మండల సరిహద్దులోని మదనపల్లె మార్గంలో గల రెండవ పొలతలగా పేరుపొందిన అక్కదేవతలగుడిలో ప్రత్యేక పూజలు జరిపానరు. వారి వారి మొక్కులతో గుర్రాలు సమర్పించి మొక్కలు తీర్చుకోవడం విశేషం.

# నిమ్మనపల్లె మండలంలో పంచముఖి ఆంజినేయస్వామి

**నిమ్మనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త:**



మండలంలో పంచముఖి ఆంజినేయులు ప్రజలను ఆకర్షిస్తున్నాడు. ఓ మొకం భీముడు, మరో మొఖం వరాహనుది, ఇంకో ముఖం అశ్వం, అచివరాన నరనసింహులు మొఖం, మద్యలో ఆంజినేయులు మొఖం ఇలా పంచముఖాలు ఉన్న ఆంజినేయస్వామి విగ్రహం చాలా అరుదు. ఇలాంటి విగ్రహం అక్కడక్కడ ఒకటి, రెండు చోట్లు మాత్రమే కనపడుతుంది. మదనపల్లె-నిమ్మనపల్లె రోడ్డులో వశిష్టస్కూల్ పక్కన అక్కగార్ల కట్టమీద ఈ విగ్రహం నిర్మించారు. 25అడుగుల ఎత్తు గల ఈ విగ్రహాన్ని రూ.8లక్షలతో నిర్మించారు. తాళ్ళపాకలో నిర్మించిన అన్నమయ్య విగ్రహ శిల్పి డి.పెంచులయ్య ఈ విగ్రహాన్ని రూపకల్పన చేశారు. ఈ విగ్రహం తయారికి శిల్పులు ఏడాదిపాటు శ్రమించారు. ఈ విగ్రహ నిర్మాణానికి బెంగుళూరుకుచెందిన లయన్ పి.రంగనాథకుమార్తెలు గౌరమ్మప్రసాద్, కరుణమ్మ రామ్మోహన్‌రావులు రూ.3లక్షలు విరాళంగా అందజేశారు. వీరేకాకుండా మదనపల్లె పట్టణంలోని మరికొందరు కూడా విరాళాలు ఆందజేశారు. 2000లో నిర్మించిని అభయాంజనేయస్వామి గుడి వెనుక ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈపంచముఖ ఆంజినేయులు ఈ మార్గంలో వెళ్ళే ప్రతి ఒక్కరిని ఆకర్షిస్తునాడు.

# వైభవంగా వరలక్ష్మి వ్రతం

ఇస్తినమ్మ వాయనం, పుచ్చుకొంటినమ్మ వాయనం

**మదనపల్లెక్రైం, ఆగస్టు 17 ప్రభాతవార్త :**



మదనపల్లె అర్బన్, రూరల్ మండలాల్లో వరలక్ష్మి వ్రతం పూజలు వైభవంగా జరిగాయి. పలు ఆలయాల్లోనూ, ఇళ్ళల్లో పూజలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. మండలలోని అర్బన్ ప్రాంతాల్లో పలుఇళ్ళల్లో వరలక్ష్మి వ్రతం పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ పూజల్లో మహిళలతో పాటు చిన్నారులు పాల్గొని పలువురికి వాయినాలు ఇచ్చారు. అంతేకాకుండా పలు గ్రామీణ ప్రాంతాల్లో సైతం వరలక్ష్మి వ్రతాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలు మాంగళ్య పూజలు, పసుపు, కుంకుమ వంటివి ఇచ్చిపుచ్చుకొన్నారు. అనంతరం భక్తులు దేవాలయాలకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం ఎంతో ప్రాధాన్యత సంతరించుకొందని పూజారులు తెలిపారు. అష్టలక్ష్మిల్లోవరాలు ఇచ్చే తల్లి వరలక్ష్మి అని శ్రావణ శుక్రవారం రోజున ప్రతిఒక్కరూ పూజించారు.

# అనారోగ్యంతో రైతు మృతి



**రామసముద్రం, ఆగస్టు 17 ప్రభాతవార్త :**
అనారోగ్యంతో రైతు మృతిచెందిన సంఘటన శనివారం మండలంలో జరిగింది. కుటుంబసభ్యుల కథనం మేరకు చెంబకూరు గ్రామ పంచాయితీ దిన్నిమీద ఎగువ హరిజన వాడకు చెందిన గంగప్ప కుమారుడు పక్కి సోమశేఖర్(35) అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలిపారు. రైతుకు ఇద్దరు కుఆరులు కలరు. ప్రభుత్వం స్పందించి అతని కుటుంబానికి ఆర్థికసాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మంత్రిచే అవార్డు అందుకొన్న ఎస్‌ఐ చంద్రశేఖర్



**రామసముద్రం, ఆగస్టు 17 ప్రభాతవార్త :**
పోలీస్‌శాఖలో ఉత్తమ సేవలు అందుకొన్న ఎస్‌ఐ చంద్రశేఖర్‌కు ఉత్తమ అవార్డు మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డిచే అందుకొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇటీవల ఇచ్చిన అవార్డుల్లో భాగంగా ఆయనకు కలెక్టర్ శ్రీదర్‌చామకూరి, ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడులు కలసి ఉత్తమ అవార్డుతో పాటు ప్రశాంసాపత్రాన్ని అందుకొన్నారు. దీంతో సహచర పోలీసులు ఎస్‌ఐను అభినందించారు.

# కోల్‌కత్తాలో పీజీ వైద్య విద్యార్థిపై జరిగిన అత్యాచారానికి నిరసన

**పీలేరు, ఆగస్టు 17 ప్రభాతవార్తః**
కోల్‌కత్తాలో పీజీ వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారానికి నిరసనగా శనివారం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో ఐఎంఏ పీలేరుశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రయివేటు వైద్యులు వైద్య సిబ్బంది అందరూ నలుపు దుస్తులు ధరించి ధర్నా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో మానవహారంగా ఏర్పడి ఐఎంఏ కార్యదర్శి పవన్‌కుమార్, కోశాధికారి ఈశ్వరసురేంద్ర ప్రభుత్వ వైద్యులు డాక్టర్లు శ్రీలత, నాగవేణి, మంజుల, విజయలక్ష్మి, శ్రీనివాస్, సోమశేఖర్‌రెడ్డి,రాజాసాహెబ్, శివయ్య, కరీముల్లా, శ్రీనివాసగుప్తా, శశిభూషణ్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి,శశిధర్‌రెడ్డి సందీప్, శ్రమంత్‌కుమార్‌రెడ్డి, శరీంతాజ్, హెడ్‌నర్సులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, థియేటర్ సిబ్బంది, జీడీఏ సిబ్బంది, పారిశుధ్ద్య సిబ్బంది, మినిస్టరీ సిబ్బంది తదితరులు భారీగా పాల్గొని నినాదాలు , నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సాయంత్రం వైద్యుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు.

# కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం వినతి

**పీలేరు, ఆగస్టు 17 ప్రభాతవార్తః**



కౌలురైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రైతు ఏపీ రైతు సంఘం అన్నమయ్య జిల్లా సమితి ఆద్వర్యంలో కలికిరి మండల తహశీల్దారు మహేశ్వరి బాయికి వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగా రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అద్యక్షులు టీఎల్ వెంకటేష్‌లు మాట్లాడుతూ కౌలు రైతులు చుట్టుపక్కల మండలాలలోని కౌలు రైతులు చుట్టు పక్కల మండలాలలో పొలాలు కౌలుకు తీసుకుని బొప్పాయి పంట సాగుచేయడం జరిగింది. నకిలీ విత్తనాలు వేయడం ద్వారా పంట సరిగ్గా రాక చాలావరకు నష్టపోవడం జరిగిందన్నారు. వీరికి న్యాయం చేయాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవశాయ శాఖ ఏడీ గారికి వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయినా స్పందించకపోవడంతో ఈరోజు నష్టపోయిన కౌలు రైతులు మండల కేంద్రాల వద్ద తహశీల్దారుకి వినతిపత్రం అందజేశారు. స్పందించిన తహశీల్దారు నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి కైలు రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కౌలు రైతులు రమణరాజు, రెడ్డెప్ప ఆదినారాయణ, నరసింహులు, నాగ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నగదు, బియ్యం వితరణ

**పీలేరు, ఆగస్టు 17 ప్రభాతవార్తః**



మండలంలోని కావలిపల్లె పంచాయతీ ఒంటిల్లుకు చెందిన తెదేపా నాయకులు శ్రీధర్‌నాయుడు ఉదారత్వం చాటుకుంటూ నగదు బియ్యం పండ్లు వితరణగా చేశారు. ఈసంఘటనకు వివరాలు మదనపల్లె ఈశ్వరమ్మ కాలనీకి చెందిన మహమ్మద్‌రఫీ రెండు సంవత్సరాలు కిందట క్యాన్సర్ వ్యాధితో మతిచెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఫైసల్‌హుస్సేన్(12), సమీయాన్(6)లు మస్కిలర్‌డిస్ట్రోఫీ అనే క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈవ్యాధి నయం కావడానికి ఈచిన్నారుల తల్లి సభిహాభాను నానా అవస్థలు పడుతున్నది. ఒక రోజు తిరుపతిలో చికిత్స చేయించుకుని వస్తుండగా శ్రీధర్‌నాయుడు వారిని ఆరాతీసి విషయం వెలుగుచూసింది. ఐదు సంవత్సరాలుగా తమ పిల్లలిద్దరికి ఈరకమైన క్యాన్సర్ వ్యాధి సోకి బాదపడుతున్నట్లు ఈచిన్నారుల తల్లి తెలిపారు. దీంతో శ్రీధర్‌నాయుడు అప్పటి నుంచి నెలనెలా 2000 ఇస్తూ ఉదారత్వం చాటుకుంటున్నాడు. తమ కుమారులకు వ్యాధి నయం అవ్వాలంటే రెండు కోట్లు అవసరమని డాక్టర్లు తెలిపారు. ప్రభుత్వం, దాతలు ఎవరైనా కరుణించి దయతలిస్తే తమ కుమారులు ఇద్దరికి వైద్యం చేసుకుంటానని ఆతల్లి చెబుతోంది.

# సీజినల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

**కేవీ.పల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్తః**
మండలంలోని గర్నిమిట్ట పీహెచ్‌సీలోని వగళ్ల గ్రామంలో ఉన్న కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థులకు చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశా లమేరకు హెల్త్ ఎడ్యుకేటర్ మ హమ్మద్‌రఫీ , సబ్‌యూనిట్ అధికారి ముజీజ్ ఆరోగ్య పర్యవేక్షకులు పురుషోత్తంలు, డాక్టర్ రేష్మా పర్యవేక్షణలో దోమల ద్వారా వ్యాప్తి చెంది వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, మెదడువాపు జ్వరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నివారణ చర్యలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, చెత్త దిబ్బలు ఊరికి దూరంగా వేసుకోవాలి, పందులను గ్రామానికి 5 మీటర్లు దూరంగా ఉంచాలి, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, నీటి నిల్వలపై మూతలు ఉంచాలి, కాలువలలో చెత్త వేయరాదు, 60 సంవత్సరాలు పైబడిన వారిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువ కనుక ఈవర్గానికి చెందిన వారు ఎక్కువగా జాగ్రత్తగా ఉండాలి, దోమల నిర్మూలన కార్యక్రమంలో భాగస్వామ్యం ఉంటేనే దోమలపై దండయాత్ర విజయవంతం అవుతుందన్నారు, నీటి ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులు టైఫాయిడ్, డయేరియా, కామెర్లు, డీసెంట్రీ వ్యాధులుపై అవగాహన కలినపంచారు. చేతులు పరిశుభ్రతలోని ఆరు దశలు చేసిచూపించారు. ఈకార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి శ్రావణి, సులోచన, ఆరోగ్య, ఆశకార్యకర్తలుపాల్గొన్నారు.

# ఆరోగ్య సిబ్బందికి రక్షణ కల్పించాలి

**కేవీ.పల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్తః**
కోల్‌కత్తాలో వైద్య విద్యార్థిని దారుణ హత్యను నిరసిస్తూ కేవీ.పల్లె మండలం గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి రేష్మ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది గర్నిమిట్ట గ్రామంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ రేష్మా మాట్లాడుతూ కోల్‌కత్తాలో జరిగిన సంఘటన సభ్యసమాజం తలదించుకునేలా ఉందని, బాధితురాలికి న్యాయం చేయాలని నిందితునికి కఠిన శిక్ష విధించాలని డిమాండు చేశారు. వైద్యులు , ఆరోగ్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను ఖండించి వారికి పూర్తి రక్షణ కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండాలి : ఎస్ఐ



**కురబలకోట, ఆగస్టు 17 ప్రభాతవార్త :**
కురబలకోట మండలం అంగళ్ళులో ముదివేడు ఎస్‌ఐ దిలీప్‌కుమార్ వాహనదారులు అందరూ లైసెన్స్‌కలిగి ఉండాలని, విద్యార్థులు త్రిబుల్ రైడింగ్ చేయరాదని అలా చేస్తే శిక్షపడుతుందన్నారు. ఈ సందర్బంగా ఎస్‌ఐ మాట్లాడతూ ట్రాఫిక్ రూల్స్‌ప్రతి ఒక్కరూ పాటించాలని, అసాంఘీక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ యూనిఫాం, రికార్డులు అన్ని సక్రమంగా ఉండాలని సూచించారు. ఈ అవగాహన సమావేశంలో ఎస్‌ఐతో పాటు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# శ్రావణ శనివారం ప్రత్యేక పూజలు

**రామసముద్రం, ఆగస్టు 17 ప్రభాతవార్త :**



మండలంలోని దిన్నిపల్లె గ్రామ సమీపంలోని మోరుకొండపై వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన గెవితిమ్మరాయస్వామి ఆలయంలో రెండవ శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కలుశేఖర్ బటర్ ఆధ్వర్యంలో అనిల్‌స్వామి, రమేష్ ఉయం స్వామివారికి వేదమంత్రాలతో ఆలయ శుద్ధి స్వామివారిని ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరణ అభిషేకలు అర్చనలు చేసి భక్తుల దర్శనార్థం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదలు అందజేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ప్రత్యేక దర్శనం, క్యూపద్దతిని గెవితిమ్మరాయస్వామి ఆలయ ఛైర్మెన్ రఘుపతి ఆలయ కమిటి సభ్యులు గ్రామ పెద్దలు క్యూలైన్‌ల్లో ఏర్పాటు చేశారు. స్వామిని దర్శించుకొని భక్తులకు అన్నదానం నిర్వహించారు. నిత్యం స్వామివారికి పూజలు జరుగుతుంటాయని ఇదే రూట్‌లో కస్తూరి పాఠశాల ఆదర్శ పాఠశాల, కళ్యాణ మండపం కలవు. ప్రభుత్వం స్పందించి వెంటనే తార్‌రోడ్డు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

# నిమ్మనపల్లె సింగల్‌విండో పైలెట్ ప్రాజెక్టుకింద ఎంపిక

**నిమ్మనపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త :**



జిల్లాల్లోనే మండల కేంద్రమైన నిమ్మనపల్లె వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని పూర్తిగా కంప్యూటరైజేషన్ చేయడానికి పైలెట్ ప్రాజెక్టు కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని డిసిసి బ్యాంకు ఏజిఎం కిరణ్‌కుమార్ తెలిపారు. ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటరైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. దేశంలోనే 96వేల వ్యవసాయ సంఘాలను 3లక్షల వ్యవసాయ సంఘాలుగా పెంచడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొందన్నారు. నిమ్మనపల్లె సహకార సంఘంలో 4961ఖాతాలు ఉండగా 3873 రైతు ఖాతాలకు ఈకేవైసి ద్వారా ఆన్‌లైన్ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె డిసిసి బ్యాంకు మేనేజర్ పవిత్ర, తహశీల్దార్ ధనాంజనేయులు, ఎంపిడిఓ రమేష్‌బాబు, సిఈఓ హరిప్రసాద్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రామ్‌ప్రసాద్, సింగల్‌విండో కార్యాలయ సిబ్బంది వేణుగోపాల్‌రెడ్డి, ధనాంజనేయులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ

**పులివెందుల, ఆగస్టు 17, ప్రభాతవార్త ః**



పులివెందుల పట్టణానికి చెందిన పోంచరెడ్డి సూర్యనారాయణరెడ్డికి సీఎం సహాయనిది కింద రూ.5లక్షలు డబ్బులు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును శనివారం ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి శనివారం లబ్ధిదారునికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమంపై తెదేపా ప్రభుత్వం ఎప్పటికీ కృషి చేస్తుందన్నారు.

WANTED
Diplomo E.E.E., Oc (W)Sc for the Post of High Skilled Contract Labour
Contact: **M/S SN Construction, KADAPA**

## డాక్టర్ హత్యపై కలికిరిలో వైద్యాధికారుల నిరసన ర్యాలీ

కలికిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త:



కలకత్తాలో మహిళా వైద్యాధికారిపై అత్యాచారం, ఆపై హత్యకు నిరసనగా శనివారం కలికిరిలో ఐఎంఎ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) పీలేరు శాఖ కార్యదర్శి డా.వై.పవన్‌కుమార్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ కలికిరి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులకు, ప్రభుత్వం రక్షణ కల్పించాలి, నినాదాలు చేశారు. అనంతరం ఐఎంఎ ప్రధాన కార్యదర్శి డా.వై.పవన్‌కుమార్ మాట్లాడుతూ మహిళా డాక్టర్‌పై అత్యాచారం చేసి ఆపై హత్య చేయడం ఎంతో బాధాకరమన్నారు. హత్యకు పాల్పడిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు 24 గంటలు వైద్య సేవలు బంద్ చేయడం జరిగిందని అత్యవసర సేవలు మాత్రమే చేయడం జరిగిందన్నారు. రౌడీ మూకలపై చర్యలు తీసుకోకపోతే మరోసారి చర్చించి ప్రణాళికలు సిద్ధం చేసి ఆందోళన కార్యక్రమాలు, నిరసన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని డా.పవన్‌కుమార్ హెచ్చరించారు. వైద్యులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని వైద్యులపై దాడికి పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఉదయ్ కిరణ్, వెంకటేష్, ఆశా లత, హాత్విక, మేడికుర్తి వైద్యాధికారి డా.చిన్నరెడ్డప్ప, డా.కావ్యగంధ, పలువురు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## వయ్యారిభామ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

కలికిరి, ఆగస్టు 17, ప్రభాతవార్త:



వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, కలికిరిలో వయ్యారి భామ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని కేవీకే కలికిరి శాస్త్రవేత్తలు శనివారం నిర్వహించారు. కాంగ్రెస్ గడ్డి, కార్యరెట్ గడ్డి, నక్షత్ర గడ్డి, ముక్కుపుల్ల మొక్క తదితర పేర్లతో కూడా ఈ వయ్యారి భామ మొదలగు పేర్లతో కూడా ఈ వయ్యారి భామ మొక్క పిలవబడుతుంది. ఎస్.సోమశేఖర్‌బాబు (శాస్త్రవేత్త) మాట్లాడుతూ వయ్యారి భామ కలగజేసే నష్టాలు మరియు యాజమాన్య పద్ధతులను విద్యార్థులకు వివరించారు. మనుషులకు చర్మ, ఊపిరితిత్తుల వ్యాధులు కలుగజేస్తుందన్నారు. ఈ కలుపు పంటల్లో 40%, పశుగ్రాసంలో 90% దిగుబడిని తగ్గిస్తుందని తెలిపారు. పంట తోటల వరుసల మధ్యలో ట్రాక్టర్ టిల్లర్‌తో సంవత్సరంలో మూడు, నాలుగు సార్లు దున్నేసి భూమిలో కలిపి వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, కలికిరి ప్రిన్సిపల్ డా.సుబ్రమణ్యం, కేవీకే శాస్త్రవేత్తలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ హత్యను ఖండిస్తూ ర్యాలీ నిర్వహించిన డాక్టర్లు

ముద్దనూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:



కలకత్తాలో జరిగిన మహిళా డాక్టర్ హత్యని ఖండిస్తూ ముద్దనూరు మండల కేంద్రంలో నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సేవలు 24గంటలు నిలిపివేయాలనే నిర్ణయానికి మద్దతుగా ముద్దనూరు మండలంలో 24గంటలు వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు శనివారం నాడు వైద్య అధికారి శ్రీకాంత్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రాణాలు పోసే వైద్యులకు రక్షణ లేకపోవడం బాధాకరం అని, వెంటనే నిందితున్ని శిక్షించి, బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా భద్రతా చర్యలు పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీకి వైద్యాధికారిణి డా.కరిష్మా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆధార్ కేంద్రాలు సద్వినియోగం చేసుకోండి-ఎంపీడీఓ

ముద్దనూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆదేశాల మేరకు ముద్దనూరు మండలంలో ఈ నెల 20వ తేది నుంచి 24వరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చంద్రమౌళి శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ముద్దనూరులో 20వ తేదిన, బొందలకుంటలో 21న, యామవరంలో 22న, కొర్రపాడులో 23న, కే.తిమ్మాపురంలో 24వ తేదిన ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ చంద్రమౌళి సూచించారు.

## రాజంపేట రూరల్ సీఐగా రమణ బాధ్యతలు

రాజంపేట అర్బన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:

రాజంపేట రూరల్ సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్‌గా బి.వి రమణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న మంజునాథ్ రెడ్డిని వీఆర్‌కు బదిలీ చేసిన విశయం తెలిసిందే. ఆయన స్థానంలో బివి రమణ తాజాగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుదును మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామీణ పరిధిలో శాంతి భద్రతలు కాపాడేందుకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు, మంచి పోలీసింగ్ చేసేందుకు కృషి చేస్తానన్నారు.

## అన్నదానం కన్నా మించిన ఆత్మసంతృప్తి మరొకటి లేదు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:



అన్ని దానాల కన్నా అన్నదానం చేయడంలో తనకు అమితమైన ఆత్మసంతృప్తి కలుగుతుందని టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ పేర్కొన్నారు. గత రెండున్నర ఏళ్లుగా ప్రొద్దుటూరు పట్టణంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన శనివారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్ట సమయంలో పనులు లేక కడుపునిండా భోజనం లేక అల్లాడుతున్న పరిస్థితులలో స్థానిక డీఎస్పీగా పనిచేస్తున్న లోసారి సుధాకర్ విజ్ఞప్తి మేరకు నాడు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశామన్నారు. కరోనా కష్ట సమయంలో పేద ప్రజల ఆకలి కేకలు విన్న తనకు ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి వారానికి ఒక సారి కొనసాగిస్తే బాగుంటుందని అభిప్రాయం ఏర్పడిందని అన్నారు. ఆ రోజు నుండి ఇప్పటివరకు ప్రతి శనివారం మరియు ప్రతి పౌర్ణమి రోజున 250మందితో మొదలైన అన్నదాన కార్యక్రమం నేడు వెయ్యి మంది ఆకలి తీరుస్తున్న తరుణంలో తనకు ఎంతో ఆత్మ సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణ చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రయాణీకులు, పాదాచారులు, నిరాశ్రయులు నిరుపేదలకు ఈ అన్నదాన కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుండడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవా కార్యక్రమాలు చేసేందుకు భగవంతుడు తనకు శక్తిని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, సీతంపల్లి రమణ, ప్రసాద్, బంగి శివ, జయచంద్ర, నల్లం రవిశంకర్, రామచంద్ర రాజు, రామయ్య గౌడ్, నాయీ బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు, యేసునాథ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొవ్వుత్తుల ర్యాలీ

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 17, ప్రభాతవార్త:

కోల్‌కత్తాలో డాక్టర్ మౌమితా దేబ్‌నాథ్‌పై జరిగిన అత్యాచారం ఘటనకు నిరసనగా ప్రొద్దుటూరులో మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. శివాలయం సర్కిల్ నుంచి రాజీవ్ గాంధి సర్కిల్ వరకు జరిగిన ఈ ర్యాలీలో ఫౌండేషన్ సభ్యులు, డాక్టర్లు, విధ్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఫౌండేషన్ చైర్మెన్ మోరె లక్ష్మణ్ రావు మాట్లాడుతూ ప్రాణాలను రక్షించే డాక్టర్లను సైతం రక్షణ లేకుండా పోతున్నదని, మహిళలు ఎక్కడైనా భద్రతగా, సురక్షితంగా ఉండేలా సమాజం ముందడుగు వేయాలని, ప్రతి పురుషుడు తన ఇంటినుంచే అమ్మాయిల మాదిరిగా సన్మార్గంలో పెరిగేలా చూసుకోవాలని అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులుయ పాల్గొన్నారు.



## డాక్టర్‌ను హత్య చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలి

పెనగలూరు, ఆగష్టు17, ప్రభాతవవార్త :



కలకత్తాలో జరిగిన మహిళా డాక్టర్ హత్యాచారం, కిరాతకంగా హత్య చేసిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని అన్నమయ్య జిల్లా ఆర్‌యంపి డాక్టర్ల సెక్రటరి డివియస్ రాజు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మండల ఆర్‌యంపి డాక్టర్లతో కలసి నిరసన కార్యక్రమమం చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య సేవలు 24 గంటలు నిలిపివేయాలనే నిర్ణయానికి తమ వంతు బాధ్యతగా నిరసనలు తెలిపారు. ప్రాణాలు పోసే వైద్యులకు కూడా రక్షణ లేకపోవడం బాధాకరం అన్నారు. వెంటనే నిందితున్ని శిక్షించాలని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితులకు కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యంపి డాక్టర్లు టి నాగరాజు, ఆర్ సురేష్, పి పవన్ కుమార్ రాజు, టిడిపి నాయకులు టి రామక్రిష్ణయ్య, జి రామసుబ్బయ్య బివి ప్రకాశ్, జి పెంచలయ్య, చంద్రమోహన్ పాల్గొన్నారు.

## కన్నెమడుగు హైస్కూల్ కమిటీ ఛైర్మన్‌గా రెడ్డిశేఖర్

తంబళ్లపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఈనెల 8వ తేదీ జరిగిన పాఠశాల ఎన్నికల కమిటీ ఎన్నికల్లో తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి సారథ్యంలో తెదేపా అభ్యర్థులు దాదాపు క్లీన్‌స్వీప్ చేశారు. ఇందులో భాగంగా తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు హైస్కూలులో ఈనెల 8న జరగాల్సిన ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ ఎన్నికను తెదేపా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి ఆదేశాల మేరకు ఆయన ప్రతినిధి మంత్రి గిరిధర్‌రెడ్డి శనివారం తంబళ్లపల్లె మండల టీడీపీ నాయకులతో కన్నెమడుగులో తిష్టవేసి తెదేపా అభ్యర్థులు కన్నెమడుగు హైస్కూలు ఛైర్మన్‌గా ఒ.రెడ్డి శేఖర్, వైస్ ఛైర్మన్‌గా డి.వనితలను టీడీపీ కూటమి నాయకుల సహకారంతో గెలిపించుకున్నారు. ఉదయం పాఠశాల కమిటీ ఎన్నిక టీడీపీ కూటమి, వైకాపా నాయకుల రంగప్రవేశంతో హైటెన్షన్ నడిచింది, మెంబర్ల ఎంపిక సజావుగా సాగి ఛైర్మన్ ఎన్నిక సమయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఎస్సై లోకేష్‌రెడ్డి తన సిబ్బందితో అప్రమత్తమై ఎన్నిక సజావుగా జరగడానికి ప్రయత్నించారు. తెదేపా ఛైర్మన్ అభ్యర్థిగా మెజార్టీ సభ్యులు ఆమోదం తెలపడంతో ఛైర్మన్‌గా రెడ్డిశేఖర్, వైస్‌ఛైర్మన్‌గా వనితలు ఎన్నికైనట్లు హైస్కూలు హెడ్మాస్టర్ మదన్‌మోహన్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ టీడీపీ ఉపాధ్యక్షుడు తులసీధర్ నాయుడు, సురేంద్ర, ఉత్తమారెడ్డి, బేరి శ్రీనివాసులు, పురుషోత్తం, కృష్ణమూర్తి నాయుడు, సామిరెడ్డి, ధనశేఖర్, మనోహర్ నాయుడు, భాస్కర్, జగదీష్, బోయపల్లి శంకర్, బీజేపీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఆనంద్, సుధాకర్, రామచంద్రారెడ్డి, కూటమి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మైనార్టీ బాలికల విద్యాభివృద్ధికి కృషి

కడప వైద్యవిభాగం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



ముస్లిం మైనార్టీ బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతోందని హజరత్ ఆయేషా జూనియర్ కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు ఖాదర్‌బాషా అన్నారు. శనివారం ఆ కళాశాల ప్రెసర్స్ డే సందర్భంగా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పాల్గొన్నారు. 1993లో ఎల్‌కేజీ నుంచి కేవలం 60 మంది విద్యార్థులతో ప్రారంభించిన స్కూలు నేడు కళాశాలగా మారి 408 మంది ఇంటర్ విద్యార్థులతో నడుస్తోందన్నారు. కళాశాల అభివృద్ధికి ఎమ్మెల్యే మాధవి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇందులో 25% మంది పేద పిల్లలకు ఉచితంగా 75% మంది పిల్లలకు మినిమం ఫీజులు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఇందులో ప్రస్తుత అధ్యక్షుడు మజీద్ అలీఖాన్, సెక్రటరీ కలీముద్దీన్, ఉపాధ్యక్షుడు అక్బర్ బాషా, ఎస్‌బీ మహ్మద్ అలీ, ఫయాజ్, మహబూబ్ బాషా, షామీర్ వల్లీ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లపై దాడులు జరగకుండా రక్షణ చట్టాలను తీసుకురావాలి

కడప వైద్యవిభాగం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



కలకత్తా ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని 2వ రోజు కడప రిమ్స్‌లో జరుగుతున్న జూడాల నిరసనకు మద్దతుగా శనివారం తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్లపై దాడులు జరగకుండా రక్షణ చట్టాలను తీసుకురావాలని ఆయన కోరారు. నేరాలకు పాల్పడే వారికి వెన్నులో వణుకు పుట్టేలా శిక్షించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రెహమాన్, కడప నగర మైనార్టీ మాజీ అధ్యక్షులు ఇమ్రాన్, ఐటీడీపీ మరియు డా.వరకుమార్ పాల్గొన్నారు.

## ఎయిడ్స్ మహమ్మారని తరిమికొడదాం

లక్కిరెడ్డిపల్లె, ఆగష్టు 17, ప్రభాతవార్త:



ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదామని పిసిఎస్ డైరక్టర్ గడికోట చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఏపి ఎయిడ్స్ నియంత్రణ సుస్త ఆదేశాలు జిల్లా ఎయిడ్స్ నివారణ వారి ఆధ్వర్యంలో శనివారం శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజీలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ ఎయిడ్సు వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఎయిడ్స్ రహిత సమాజ స్థాపన లక్ష్యంగా పెట్టుకొని ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను ఆదరించాలన్నారు తల్లిపాలు, వీర్యం నక్తం ద్వారా ఎయిడ్స్ వ్యాప్తి చెందుతుందని ఆయన తెలియజేశారు. కపుగులింతలు, కలసి భోజనం చేయడం వలన వ్యాధి వ్యాప్తి చెందన్నారు ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ యువత ఎయిడ్స్ గ్రస్తులను వెలియకుండా వారిని ఆదరించాలన్నారు. ఎయిడ్స్ వ్యాధుగ్రస్తులను ఆప్యాలు గంగా పకరించడం వారినీ దగ్గరికి తీసుకొని ఆదరించాలన్నారు. మేనేజర్ స్వాతి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు మందులు ప్రతి ఆసుపత్రి నందు ఉచితంగా మందులు అందిస్తుందని మందులను సద్వినియోగం చేసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎస్ అల్లావలి, సాదుల్లాభాష, రెడ్డయ నాగేశ్వర ఆద్యాపకులు సహదేవరెడ్డి కళ్యాణ్ శాంతయ్య సుందరం గంగి రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి గర్భవతికి పోష్టిక ఆహారాన్ని అందించండి

లక్కిరెడ్డిపల్లె, ఆగష్టు 17, ప్రభాతవార్త:



ప్రతి గర్భవతికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని అందించాలని సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం రవీంద్రనగర్ నాలుగు అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భం దాల్చిన వెంటనే గర్భవతి పేరు రిజిస్ట్రేషన్ చెయ్యాలన్నారు. అలాగే పౌష్టిక ఆహారం అందించేటప్పుడు పేష్ వ్యాప్ ద్వారా అందించాలన్నారు. ప్రతి రోజు గర్భవతులకు ఆకు కూరలు, పప్పు దినిసలు పాలు గుడ్డు అందించాలన్నారు. గర్భవతులు ఆరోగ్యసూత్రాలు పాటించాలని ప్రతి నెల క్రమం తప్పకుండా టీకాలు, వేయించుకోవాలన్నారు. బేటి బచావో బేటతి పడావో కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని అంగన్వాడి కార్యకర్తలకు సూచించారు. అనంతరం గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, తులసమ్మ హైమావతి, సోని అంగన్వాడి కార్యకర్త రుక్మణి బాలింతలు గర్భవతులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో టేబుల్, కుర్చీలు వితరణ

రాయచోటి, ఆగస్టు 17, ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఎన్జీవో కాలనీలో ఉండే అంగన్‌వాడీ కేంద్రానికి లయన్ విజయకుమారి ఆర్థిక సహాయంతో శనివారం టేబుళ్లు, కుర్చీలను అందజేయడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి తెలిపారు. అనంతరం దాత లయన్ విజయకుమారి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రానికి టేబుల్ కుర్చీలు కావాలని తెలపగా నా వంతుగా అంగన్‌వాడీ కేంద్రానికి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంటీ కోఆర్డినేటర్ లయన్ పీఎస్ హరినాథ్‌రెడ్డి, జోన్ ఛైర్మన్ లయన్ షేక్ మహ్మద్, ఉపాధ్యక్షులు లయన్ పి.హరీష్ చంద్ర, లయన్ రాంపరమేష్ నిసాద్, వెంకట్ రామరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ నాగసుధ, శ్రీదేవిరెడ్డి, రాణి, ఆషా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ శనివారం వేడుకలు

గాలివీడు, ఆగస్టు 17(ప్రభాతవార్త):



మండలంలోని అరవీడు ఆంజనేయస్వామి దేవాలయంలో మండల కేంద్రం స్థానిక బ్రాహ్మణవీధిలో కొలువైవున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ మాసం రెండవ శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేదపండితులు నాగఫణికిశోర్‌శర్మ, అర్చకులు ఆనంద్‌ఆచార్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజామునే మూలవిరాట్‌మూర్తులను తులసీదళాలతో విశేషంగా అలంకరించారు. భక్తిశ్రద్ధలతో స్వామి వారికి అభిషేకాలు, నైవేద్యాలను సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రం వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో టీటీడీ కళాకారుడు డాక్టర్ నాగేశ్వరరావు బృందంచే హరికథ కార్యక్రమం నిర్వహించారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి

గాలివీడు, ఆగస్టు 17(ప్రభాతవార్త):



కోల్‌కతాలోని ఆర్జీకర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో ట్రైనీ వైద్యురాలిని హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ ప్రభుత్వ వైద్యాధికారిణి డా.రాధమాధవి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో హత్యాచార ఘటనకు నిరసనగా బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బందితో కలిసి మానవహారంగా ఏర్పడి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న వైద్యురాలిపై హత్యాచారం చేయడం సభ్యసమాజం తలదించుకునేలా చేసిందన్నారు. ఇంతటి పాశవిక హేయమైన నేరానికి పాల్పడిన వారిని ఉపేక్షించరాదన్నారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సీహెచ్ఓలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నమండెం ఎస్ఐగా సుధాకర్

చిన్నమండెం, ఆగస్టు 17, ప్రభాతవార్త :



చిన్నమండెం మండలం ఎస్ఐగా వి. సుధాకర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన చిట్వేల్ మండల ఎస్ఐగా పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో ఈయన చిన్నమండెం ఎస్ఐగా పని చేసి వున్నారు. ఆయన మండలంలో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## వైద్యులకు రక్షణ కల్పించాలి

తొండూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త :



వైద్యులకు రక్షణ కల్పించాలని తొండూరు పీహెచ్‌సీ వైద్యులు, నర్సులు, ఆశా వర్కర్లు, సిబ్బంది డిమాండ్ చేశారు. కలకత్తాలో జూనియర్ వైద్యురాలిని మానభంగం చేసి చంపిన దానికి నిరసనగా వారు శనివారం ర్యాలీ చేశారు. దేశంలో వైద్యుల రక్షణకు పటిష్టమైన చట్టం తీసుకురావాలని బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అరీఫుల్లా, రేష్మా, హెల్త్ ఎద్యుకేటరు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి పోటీల్లో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

వేంపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్త :



వేంపల్లెలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో దివిజ సంపతి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపినట్లు ఇన్‌ఛార్జి హెచ్ఎం చెరుకూరి శ్రీనివాసులు తెలిపారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థినులు కుమారి దేవిక, వేద శ్రావ్యలను ఉపాధ్యాయులతో కలిసి ఆయన అభినందించారు. స్వాతంత్ర్య సమరయోధుల ఏకపాత్రాభినయం ప్రదర్శనలో ఈ విద్యార్థినులు ప్రతిభ చూపారు.

## ఇంటింటికీ మంచినీటి కుళాయి కనెక్షన్

వేంపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్త :



జల్‌జీవన్ పథకం కింద ఇంటింటికీ మంచినీటి కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు వేంపల్లెలో శనివారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర మైనార్టి కార్పొరేషన్ మాజీ డైరెక్టరు ఎస్ఎండి షబ్బీర్ ఇమామ్ నగర్‌లో నీరు నిలబడిన విషయాన్ని అధికారులకు వివరించారు. సమస్యను పరిష్కరించేందుకు పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి, వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డిల దృష్టికి తీసుకువెళ్లడంతో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ.10.00లక్షలు మంజూరు చేయించారని ఆయన అధికారులకు తెలిపారు. త్వరితగతిన ఇంటింటికి కుళాయి కనెక్షన్ పూర్తి చేస్తే అక్కడ ఉన్న మురికినీటి సమస్యను పరిష్కరించేందుకు సీసీ రోడ్లు వేసేందుకు అనువుగా ఉంటుందని ఆయన అధికారులకు విన్నవించారు.

## ఆంధ్ర అయోధ్య దశరథ మహారాజు స్వామి దేవస్థానంలో అన్నదానం

చక్రాయపేట, ఆగుష్టు 17, ప్రభాతవార్త:



చక్రాయపేట మండలం రాయచోటి వేంపల్లి మెయిన్ రోడ్డు దేవరగుట్టపల్లి నాగులగుట్టపల్లి మధ్యలో త్రేత యుగంలో వెలసిన భగవంతుడైన శ్రీ రామచంద్రుని తల్లిదండ్రులు కౌసల్య సుమిత్ర కైకేయి శ్రీదశరథ మహారాజు దేవస్థానం నందు శ్రావణమాసంలో అన్నదానం చేసిన వారికి సిరిసంపదలు కలుగుతాయని పెద్దలు తెలిపారు గండి పోయే భక్తులందరూ అన్ని దానాల కన్న అన్నదానం మిన్న గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రతి శనివారం అన్నదానం జరుగుతుంది ఈ కార్యక్రమానికి స్వామివారి అన్న ప్రసాదం దాత దాసరి రామకృష్ణ కుమారుడు ఫణీంద్ర వారి కుటుంబ సభ్యులు సురభి ఉప సర్పంచ్ దాసరి ఆంజనేయులు దాసరి శ్రీకర్ మాజీ సర్పంచ్ సుమ్మరామయ్య ఆలయ ధర్మకర్త సోమ రామసుబ్బయ్య సోము చిన్న సిద్దయ్య సోము పెద్ద సిద్దయ్య మరియు భక్తులందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమాలని దశరథ మహారాజు స్వామి ట్రస్ట ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

## బెంగాల్ డాక్టర్ హత్యపై వైద్యులు విధులు బహిష్కరణ

రైల్వేకోడూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త:



పశ్చిమ బెంగాల్లో ఇటీవల విధులను నిర్వహిస్తున్న వైద్యురాలిని కిరాతకంగా హత్య చేయడం పట్ల రైల్వేకోడూరు లోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు పనిచేస్తున్న వైద్యులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు వచ్చిన రోగులకు వైద్య సేవలు నిర్వహించకుండా విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు బృందం మాట్లాడుతదూ రంగాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు వెంటనే హత్య చేసిన నిందుతును గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ల బృందం డిమాండ్ చేశారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు

రామాపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త:



ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని రామాపురం ఎస్సై వెంకట సుధాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇసుక అక్రమంగా రవాణా చేస్తే భారీగా జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఇసుక అవసరం ఉన్న వారు ముందుగా సంబంధిత అధికారుల నుంచి అనుమతి పొందాలన్నారు. వాహనదారులు వాహనాలు నడిపే యజమానులు వాహనం యొక్క పర్మిట్లు తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ శర్మ సిబ్బంది పాల్గొన్నారు.

# పవన కుమారునికి భక్తులు జేజేలు



చక్రాయపేట,ఆగష్టు 17,ప్రభాతవార్త:

పవన కుమారునికి రాయలసీమ నలుమూలల నుండి వచ్చిన భక్తులు జేజేలు రెండో శనివారం పలికారు గండి క్షేత్రానికి మొదటి వారం కంటే రెండో వారం భక్తుల రద్దీ ఎక్కువగా కనిపించింది ఉదయం నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు క్యూ లైన్లో సర్వదర్శనం ప్రత్యేక దర్శనం విఐపి దర్శనాల క్యూలైన్లలో రద్దీగా కనిపించింది క్షేత్రానికి వచ్చిన అంజన్నకు మొక్కులు తీర్చుకున్నారు అనంతరం వారు ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి దేవస్థానాలుకు వెళ్లి అక్కడ కూడా దర్శనాలు చేసుకున్నారు గండి క్షేత్రంలో హరికథలు చెక్కభజన వంటి కార్యక్రమాలు భక్తులకు ఎంతగానో అలంకరించాయి అలాగే గండి క్షేత్రానికి భక్తులు ఎక్కువగా రెండవ శనివారం వస్తారని ముందస్తు జాగ్రత్త ఆలయ అధికారులు ట్రిబుల్ ఐటీ విద్యార్థులను భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారిని ఏర్పాటు చేశారు కళ్యాణ కట్ట వద్ద కూడా రెండవ శనివారం భక్తుల రద్దీ ఎక్కువగానే కనిపించింది ట్రిబుల్ ఐటీ విద్యార్థులు,ఎస్సై రంగా రావు ఆధ్వర్యంలో ఎటువంటి ఇబ్బందులు భక్తులు కలగకుండా రెండవ శనివారం ట్రాఫిక్ అంతరాయం ఎక్కువగా ఉంటుందని దృష్టిలో పెట్టుకొని ఎటువంటి అంతరాయం కలగకుండా సిబ్బందితో చూశారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇరువురు అరెస్ట్

- 3 కేజీలు గంజాయి, రూ.6500 నగదు స్వాధీనం



కడప క్రైం, ఆగష్టు 17, ప్రభాతవార్త:

కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పర్యవేక్షణలో డిస్ట్రిక్ట్ నార్కోటిక్స్ కంట్రోల్ సెల్ ఆధ్వర్యంలో గంజాయి విక్రయాలపై విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నామని చిన్నచౌకు ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ వి.సీతారామిరెడ్డి, రిమ్స్ పీఎస్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజరాజేశ్వరరెడ్డిలు తెలిపారు. శనివారం నగరంలోని చలమారెడ్డి పల్లె వద్ద తమ సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా భాగ్యనగర్ కాలనీకి చెందిన మహేష్, పటైటస్ మనోహర్ అనే ఇద్దరిని అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుంచి 3 కేజీల గంజాయితో పాటు 1 ఫోను, రూ.6500 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం జరిగేలా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

- కోర్టు మానిటరింగ్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లతో సమీక్షా సమావేశం
- దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



కడప క్రైం, ఆగష్టు 17, ప్రభాతవార్త:

సకాలంలో సాక్షులను కోర్టులో హాజరుపరిచి బాధితులకు న్యాయం జరిగేలా సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు కోర్టు మానిటరింగ్ సిబ్బందితో దిశా నిర్దేశం చేశారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని కోర్టు మానిటరింగ్ సిబ్బందితో, పోలీసు స్టేషన్‌లకు చెందిన కోర్టు కానిస్టేబుళ్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నతాధికారులకు నివేదించాలని ఆదేశించారు. అన్ని టయల్ కేసుల్లో సత్వర, సక్రమ విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టులో ఛార్జిషీట్ ఫైల్ చేసిన అనంతరం కోర్టు ద్వారా సంబంధిత కేసులలో సీసీ నంబర్లను తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతనంగా అమలులోకొచ్చిన బీఎన్ఎస్ఎస్ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కొత్త చట్టం మేరకు కోర్టు ప్రొసీడింగ్స్ జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రతి కోర్టు కానిస్టేబుల్ విధిగా తన పోలీసు స్టేషన్‌కు సంబంధించి కోర్టులో హాజరవుతున్న ప్రతి కేసు గురించి అవగాహన పెంచుకొని సరైన సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. కోర్టు ట్రయల్ సందర్భంలో సంబంధిత స్టేషన్ హౌస్ అధికారి కూడా సమర్ధవంతంగా కేసు విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ లోసారి సుధాకర్, కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ వినయ్‌కుమార్‌రెడ్డి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్‌లు డి.భాస్కర్‌రెడ్డి, సయ్యద్ హాషం, కోర్టు మానిటరింగ్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# నూతనంగా ఎంపికైన పాఠశాల విద్యా కమిటీలతో సమాజ హితమే లక్ష్యంగా ఎస్పీ వినూత్న కార్యక్రమం

కడప క్రైం, ఆగష్టు 17, ప్రభాతవార్త:



జిల్లాలో నేరాల కట్టడికి బహిరంగ మద్యపాన నిర్మూలనే లక్ష్యంగా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తున్నారు. ఇటీవల పాఠశాల విద్యా కమిటీల ఎన్నికలు జరిగిన నేపథ్యంలో పోలీసు, ఆయా విద్యా కమిటీలను భాగస్వామ్యం చేస్తూ పాఠశాలల పరిసరాల్లోని పిచ్చి మొక్కలు, ఇతర వ్యర్థాలను తొలగించి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే సమాజ హిత కార్యక్రమానికి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు శ్రీకారం చుట్టారు. జిల్లాలో ఇప్పటికే మద్యపానం సేవించే 254 బహిరంగ ప్రదేశాలను గుర్తించి పంచాయతీ, మున్సిపల్ శాఖల సమన్వయంతో పరిశుభ్రంగా చేయడంతో పాటు పోలీసు నిఘా ముమ్మరం చేశారు. కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకుంటున్నారు. దీంతో జిల్లాలో చాలా వరకు బహిరంగ మద్యపాన సేవనం తగ్గడంతో ఓ మంచి కార్యక్రమం చేపట్టడం సత్ఫలితాలు ఇవ్వడంతో కొనసాగింపుగా పోలీసు అధికారులు పాఠశాల విద్యా కమిటీల భాగస్వామ్యంతో గంజాయి, బహిరంగ మద్యం సేవించే పాఠశాలల పరిసరాలను పరిశుభ్రం చేసేలా కార్యాచరణ రూపొందించారు. గురుపూజోత్సవం నాటికి పాఠశాలల పరిసరాలు ఆహ్లాదకరంగా మార్చేందుకు కృషి చేస్తూ లక్ష్య సాధనకు శ్రమిస్తున్నారు.

# పౌష్టికాహారంతోనే అంధత్వ సమస్యలు దూరం

పులివెందుల రూరల్, ఆగష్టు 17, ప్రభాతవార్త ః



పౌష్టికాహారం తీసుకోవడం వలన అంధత్వ సమస్యలు దూరం అవుతాయని కంటి పరీక్షల నిపుణులు సుధాకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జ్యోతిరావు పూలే బీసీ బాలికల వసతి గృహంలో శనివారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటిచూపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులను పరీక్షించి కంటి అద్దాలు అవసరమైన వారిని గుర్తించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులపై ఎస్సై అనీల్ దాష్టీకం

- నా పంథా నాదే.. మారని ఎస్సై తీరు
- నడిరోడ్డులో ఉద్యోగులను లాఠీతో చితకబాదిన వైనం
- కరెంటు ఆఫీసు వద్ద నిరసనకు దిగిన ఉద్యోగులు
- ఎస్సైని వీఆర్‌కు పంపిన ఎస్పీ



పులివెందుల, ఆగష్టు 17, ప్రభాతవార్త ః

ఉద్యోగంలో చేరినప్పటి నుండి నా పంథా నాదే.. నా తీరు ఎప్పటికీ మార్చుకోనంటూ తన దూకుడు స్వరూపాన్ని మరోసారి చూపించిన ఎస్సై అనీల్‌కుమార్.. గతంలో కూడా ఉన్నతాధికారులు పనిష్మెంట్ ఇచ్చి తీరు మార్చుకోవాలని చెప్పినా మార్చుకోని నైజం అతనిది. ఎస్సై అన్న పదవి గర్వంతో అర్ధరాత్రి ఎస్సై అనీల్‌కుమార్ జూనియర్ లైన్‌మెన్‌లపై దాష్టీకం చేశారు. పులివెందుల పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో వర్షం పడడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడిందని కంప్లైంట్ రావడంతో లైన్‌మెన్ సుధాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు జూనియర్ లైన్‌మెన్లు అయిన షఫి, గురురాజ్‌లు కంప్లైంట్ వచ్చిన ప్రదేశానికి వెళ్లి మరమ్మతులు చేసి బైకు మీద తిరిగి వస్తున్న సమయంలో వెంకటేశ్వరస్వామి దేవస్థానం సమీపంలోకి వచ్చిన తరువాత అక్కడ ఉన్న బీట్ కానిస్టేబుల్ బైకును ఆపి ఎవరు మీరు? ఎందుకు అర్ధరాత్రి వస్తున్నారని ఆరా తీసి పూలంగళ్ల వద్ద ఎస్సై అనీల్ ఉన్నారు.. పదండి అని పిలుచుకుని వెళ్లారు. అక్కడకు పోయిన తరువాత ఎస్సై అనీల్‌కు వాళ్లు విద్యుత్ శాఖలో జూనియర్ లైన్‌మెన్లుగా పనిచేస్తున్నామని, కంప్లైంట్ వచ్చిందని, మరమ్మతులు చేసి తిరిగి వస్తున్నామని సమాధానమిచ్చారు. ఎస్సై పట్టించుకోకుండా బైకు బ్యాగు చెక్ చేయగా అందులో ప్లాస్టిక్ గ్లౌజు, కటింగ్ ప్లయర్ కనిపించాయి. దీంతో మీరు దొంగతనం చేయడానికి వచ్చారా? వేలిముద్రలు పడకుండా గ్లౌజులు తెచ్చుకున్నారా అంటూ లాఠీతో వారిని చితకబాదారు. వెంటనే ఆ ఉద్యోగులు చరవాణి ద్వారా లైన్‌మెన్ సుధాకర్‌రెడ్డికి విషయం తెలిపారు. లైన్‌మెన్ సుధాకర్‌రెడ్డి అక్కడకు చేరుకని ఎస్సైతో మాట్లాడుతూ వారు జూనియర్ లైన్‌మెన్ అని, కంప్లైంట్ రావడంతో మరమ్మతులు చేసి తిరిగి వస్తున్నారని తెలిపారు. నీవు రెడ్డి అయితే నీవేమన్నా తోపువా అంటూ ఎస్సై దుర్భాషలాడుతూ ఐడీ కార్డు ఇవ్వు అని చెప్పారు. ఐడీ కార్డు ఇంటిలో ఉందని సుధాకర్‌రెడ్డి సమాధానమిచ్చారు. దీంతో ఎస్సై ఆగ్రహించి నీవు కూడా దొంగనాకొడుకువే పదవోయ్ అంటూ పోలీసుస్టేషన్‌కు తరలించి స్టేషన్ వద్ద కూడా మరోసారి ఆ ఇద్దరు కార్మికులపై లాఠీతో చేయి చేసుకున్నారు. దీంతో లైన్‌మెన్ సుధాకర్‌రెడ్డి ఏఈకి విషయం చెప్పడంతో ఏఈ సంబంధిత అధికారుల ఐడీ కార్డులు తీసుకువెళ్లి ఎస్సై అనీల్‌కు చూపించారు. ఇష్టం వచ్చినట్లు ఎస్సై దుర్భాషలాడి సంతకాలు పెట్టించుకుని వారిని వదిలేశారు. అయితే ఇదంతా ఎస్సై తాగిన మత్తులో ఉండి ఇష్టం వచ్చినట్లు వ్యవహరించినట్లు సమాచారం. దీంతో ఎటువంటి తప్పు లేకున్నా తమపై ఎస్సై అనీల్ వ్యవహరించిన తీరుపై శనివారం విద్యుత్ కార్యాలయం వద్ద విద్యుత్ ఉద్యోగులందరు కలిసి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు వెంటనే ఎస్సై అనీల్‌ను కడప వీఆర్‌కు బదిలీ చేశారు. ఈ సంఘటనపై పూర్తి విచారణకు ఆదేశించారు. దీంతో విద్యుత్ ఉద్యోగులు ధర్నాను విరమించారు. ఈ సంఘటన పులివెందులలో చర్చనీయాంశంగా మారింది. ఎస్సై అనీల్‌కుమార్ పదవి చేపట్టినప్పటి నుండి పనిచేసిన ప్రతిచోట దురుసుగా ప్రవర్తించడం జరుగుతోంది. దీంతో గతంలో కూడా ఉన్నతాధికారులు పనిష్మెంట్ ఇచ్చారు. అయినప్పటికీ అతని వ్యవహార శైలిలో ఎటువంటి మార్పు రాకపోవడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాదికారులు ఎస్సై అనీల్‌పై కఠిన చర్యలు తీసుకుని అతని వ్యవహార శైలి మారేలాగ జాగ్రత్తలు తీసుకోవాలని పులివెందుల వాసులు కోరుతున్నారు.

## సీఐ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల టిడిపి నాయకులు

ఖాజీపేట, ఆగష్టు 17, ప్రభాతవార్త:



ఖాజీపేట పట్టణంలో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించాలని సీఐ మోహన్‌ను మండల టిడిపి నాయకులు కోరారు. ఖాజీపేట పోలీస్ స్టేషన్‌లో సీఐగా బాధ్యతలు చేపట్టిన మోహన్‌ను టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఖాజీపేట పట్టణంలో వాహణాలు రద్దీ ఎక్కువైందని పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పలు రకాల సమస్యలను సీఐ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో రావులపల్లె టీడీపీ నాయకులు గంగవరం ఆదినారాయణ రెడ్డి, పాటిమీదపల్లె దాసరి శ్రీనివాసులు యాదవ్, పుల్లూరు పంచాయతీ నాయకులు ఇరగంరెడ్డి ప్రతాప్‌రెడ్డి, నంద్యాల సుబ్బయ్య యాదవ్ పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

-కలకత్తాలో విధుల్లో ఉన్న వైద్యురాలు మౌమిత దేబనాథ్ పై హత్యాచారం చేసిన నిందితులను అరెస్ట్ చేయాలి

లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 17,ప్రభాతవార్త:



ఈ నెల ఆగష్టు 9వ తేదీన పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలకత్తాలో వైద్య విద్యార్థిని మౌమిత దేబనాథ్ డ్యూటీలో ఉన్న సమయంలో కొంతమంది అగాంతకులు సాముహిక హత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని పిడియస్ యు ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లె మండలం జాండ్రపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ రోజురోజుకి మహిళలపై కామాంధుల అరాచకాలు పెరిగిపోతున్నాయని 78 సంవత్సరాలు ఈ స్వాతంత్ర భారతదేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దిశా, నిర్భయ, ఫోక్సో ఇలా ఎన్ని చట్టాలు వచ్చినప్పటికీ ఎటువంటి రక్షణ లేదని చట్టాలన్నీ డబ్బున్న వారి చేతుల్లో చుట్టాలుగా మారుతున్నాయి తెలిపారు. తల్లి జన్మనిస్తే డాక్టర్లు పునఃర్జన్మణిస్తున్నారని అటువంటి డాక్టర్స్ పై లైంగిక వేధింపులు జరపడం చాలా బాధాకరమన్నారు. ఆగష్టు 9వ తేదీన వైద్య విద్యార్థి మౌమిత దేబనాథ్ పై అత్యాచారం జరిగిన ఇంతవరకు ఎందుకు ఉరి తీయలేదని ప్రశ్నించారు ఈ మధ్యకాలంలోనే చాలా రాష్ట్రాలలో మరి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా హత్యాచారాలకు పాల్పడుతున్న కొందరు పెద్ద పెద్ద నాయకుల అండదండలతో బయటకు వస్తున్నారు కానీ వాళ్ల చేతులలో బలైపోతున్న విద్యార్థులకు మహిళలకు మాత్రం న్యాయం జరగకుండా పోతుందని పేర్కొన్నారు విద్యార్థుల పై మహిళలపై అత్యాచారానికి పాల్పడిన ఎంత పెద్ద అండదండలు ఉన్న వారి పైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎస్‌ఐసి ఎంప్లాయిస్ యూనియన్ కర్ణాటక రాష్ట్ర నాయకులు అంకన్న సాఫ్ట్వేర్ టీం లీడర్ స్వరూప్ తేజ,హెచ్ డిఎఫ్ సి బ్రాంచ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అనిల్,శ్రీనివాసులు,రఫీ, రామాంజనేయులు, అరుణ్ తేజ్,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలపై ప్రత్యేక నిఘా

పులివెందుల, ఆగష్టు 17, ప్రభాతవార్త ః

పులివెందులలో వరుస దొంగతనాలపై డీఎస్పీ తిరుపాల్‌నాయక్ స ్పందించారు. దొంగతనాలు అరికట్టేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు. శనివారం ఉదయం పులివెందుల డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర పోలీసు యంత్రాంగం ఏర్పాటు చేసిన లాకింగ్ సిస్టమ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరైనా ఊరికి వెళ్లేటప్పుడు సంబంధిత పోలీసుస్టేషన్‌లో సమాచారమిస్తే ఆ ఇంటికి కెమెరాను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నెలలు, సంవత్సరాల తరబడి ఊర్లకు వెళ్లే వారికి ఈ విధానం కష్టమని, సమాచారమిస్తే ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు. ఊర్లకు వెళ్లే వారు పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. మద్యం కొనుగోలు చేసి ఇళ్లకు వెళ్లి తాగాలని, బహిరంగ ప్రదేశాలలో, రింగ్‌రోడ్డులలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ పత్రికాముఖంగా హెచ్చరించారు. ఎవరికి ఏ సందేహం వచ్చినా పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు. ప్రజల సేవ చేసేందుకే పోలీసుశాఖ ఉందని ఆయన పేర్కొన్నారు.

## డాక్టర్ మౌనితకు న్యాయం చేయాలి

పులివెందుల, ఆగష్టు 17, ప్రభాతవార్త ః



పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో జూనియర్ డాక్టర్ మౌనితపై అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనలో నిందితులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయంచేయాలని వైద్య సిబ్బంది, ఉద్యోగులు డిమాండ్ చేశారు. పులివెందులలో శనివారం సాయంత్రం పాత ఆర్టీసీ బస్టాండు నుండి పూలంగళ్ల కూడలి వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిక్కచ్చిగా విచారణ చేపట్టి నిందితులను శిక్షించి బాధితులకు న్యాయంచేయాలని డిమాండ్ చేశారు.

## డా.మౌమిత సంఘటన అత్యంత అమానుషం

చిట్వేలి, ఆగష్టు 17, ప్రభాతవార్త:



కలకత్తాలో విధులు నిర్వహిస్తున్న వైద్య విద్యార్థిని డా.మౌమితపై అత్యాచారం, హత్య అత్యంత అమానుష సంఘటన అని మండల వైద్యాధికారి డా.అబ్దుల్ వకీల్ అన్సారి, ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో రాజేశ్వరి పేర్కొన్నారు. శనివారం సంబంధిత సంఘటనపై న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ విధులు బహిష్కరించిన వైద్యులు, ఐసీడీఎస్ సిబ్బంది సంయుక్తంగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన, మానవ హారం నిర్వహించారు. మనుషులకు ప్రాణాలు నిలిపే వైద్యులకు రక్షణ కరువైందని వాపోయారు. ప్రభుత్వం కఠినమైన చట్టాలను అమలు పరిచి మహిళలకు భద్రత కల్పించాలన్నారు. ఇట్టి సంఘటనలు పునరావృతం కాకుండా దోషులకు సత్వరమే కఠిన శిక్షలు అమలుపరచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైద్యురాలు డా.సల్మా, ఆయుష్ డా. జయప్రకాష్, హెల్త్ అసిస్టెంట్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఐసీడీఎస్ గ్రేడ్-1 సూపర్‌వైజర్లు విశాలాక్షి, సురేఖ రాణి, టైపిస్ట్ హరీష్, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



బద్వేలు, ఆగష్టు 17 (ప్రభాతవార్త):

శ్రావణమాసం శనివారం పురస్కరించుకుని నియోజకవర్గంలోని వల్లెరవారిపల్లె గ్రామంలో లోని స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి,అమ్మవార్లను అలంకరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు పూజారి తీర్థ ప్రసాదాలు అందించారు. శని త్రయోదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవగ్రహాలన్ని కూడా నరసింహస్వామి ఆదీనంలో ఉంటాయి కనుక శని త్రయోదర్శి రోజున స్వామివారిని దర్శించుకోవడం వలన ఏలిన నాటి శని దోషం తొలగి పోతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం .అలాగే ఎన్నో సమస్యలతోవచ్చిన తమకు స్వామి వారి దర్శనంతో పరిష్కారమవుతున్నాయని పలువురు భక్తులు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. అలాగే కోరిన కోర్కెలు నెరవేరుతున్నాయని, స్వామిని దర్శించుకోవడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి బోవిల్ల రామిరెడ్డి సతీమణి రమణమ్మ, కుమారుడు రాజగోపాల్‌రెడ్డి సహకరించారు.

## శ్రీ వారికి విశేష పూజలు



బద్వేలు అర్బన్ , ఆగష్టు 17 ప్రభాతవార్త :

పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి అభిషేకం, కుంకుమార్చన, పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలుగా సత్యనారాయణ, సతీమణి శ్రీదేవి, పబ్బతి చంద్రశేఖర్, సతీమణి వసంతలక్ష్మి, లక్ష్మినారాయణరెడ్డి, సతీమణి స్వర్ణలత, నాగేంద్రనాథరెడ్డి, సతీమణి ఉమామహేశ్వరి, యాదాళ్ల నాగేశ్వరరావు, సతీమణి కుమారి, ప్రత్యేక ఉభయ దాతలుగా పల్లి శ్రీనివాసరావు, సతీమణి వెంకటలక్ష్మి, బొమ్మిడాయల ఆదినారాయణ, సతీమణి సౌజన్య, మదుళ్లపల్లె వెంకటసుబ్బయ్య, సతీమణి గంగాశాలిని ఉతకాల వెంకటసుబ్బారావు, సతీమణి ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే వెంకటేశ్వర స్వామి వారిని పలువురు భక్తులు , భక్తి, శ్రద్దలతో స్వామివారినిదర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వివి.రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో ఆలయ మేనేజర్ ఒమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నేడు ఉలిమెళ్ల లేక్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల రూరల్, ఆగష్టు 17, ప్రభాతవార్త ః

పులివెందులలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెళ్ల లేక్ ఫ్రంట్‌లో ఆదివారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పరిపాలనాధికారి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని విజయవాడ ఎక్సలెంట్ ఇన్‌స్టిట్యూట్ నాగార్జున ఇంగ్లీష్ మీడియం చిన్నారులచే నృత్య ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. సందర్శకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

రాజుపాళెం,ఆగష్టు17,ప్రభాతవార్త.



మండల పరిధిలోని అర్కటవేముల గ్రామంలో శనివారం అక్రమంగా మద్యం అమ్ముతున్న నరశింహులు అనే వ్యక్తిని యస్ఐ వెంకటరమణ అరెస్టు చేసి అతని వద్దనుండి 17మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొనికేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## చిట్వేలి ఎస్సైగా రఘురాం బాధ్యతలు

చిట్వేలి, ఆగష్టు 17, ప్రభాతవార్త:



చిట్వేలి మండలం ఎస్సైగా కె.రఘురాం శనివారం బాధ్యతలు స్వీకరించారు. పుల్లం పేట ఎస్సైగా పనిచేసి రాయచోటి వీఆర్‌కు బదిలీ అయిన తాను చిట్వేలి ఎస్సైగా విధు ల్లో చేరారు. తాను మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహన చోదకులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మండల సమస్యలపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామని ఎస్సై రఘురాం తెలిపారు.